మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
బుధవారం | 13 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8



## పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

-జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

8 లో



# వేగం తీసిన ప్రాణం



### ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన క్వాలిస్

### ముగ్గురు విద్యార్థుల దుర్మరణం

### మరో ఎనిమిది మందికి గాయాలు

### ఘటనపై మంత్రి హరీష్ దిగ్భ్రాంతి

చిన్నకోడూరు, సెప్టెంబర్ 12, మనం న్యూస్: జీవితంపై ఎన్నో కలలు కంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్న విద్యార్థుల ఆశలకు ఆ కుటుంబాల జీవితాల్లో అతివేగం విషాదాన్ని నింపింది. పరీక్ష రాసేందుకు వెళ్లి తిరుగు ప్రయాణమైన పదకొండు మంది విద్యార్థులు కలిగిన క్వాలిస్‌ను అతివేగంగా నడుపుతూ ఆగి ఉన్న లారీని ఢీ కొట్టడంతో ముగ్గురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఎనిమిది మంది విద్యార్థులు గాయాలపాలయ్యారు. రాజీవ్ రహదారిపై రక్తపు మడుగుల్లో విలవిలలాడుతూ కొంతమంది, విగత జీవులుగా పడి ఉన్న మరో ముగ్గురు మృతి చెందారని తెలుసుకొని సిద్దిపేట విషాదంలో మునిగిపోయింది. సిద్దిపేట ఇందూర్ కళాశాలకు చెందిన విద్యార్థులు కరీంనగర్‌లో పరీక్ష రాసి మంగళవారం మధ్యాహ్నం సిద్దిపేటకు తిరుగు మిగతా 2లో..

## మోడీతోనే సుపరిపాలన

-ప్రపంచంలోనే బలమైన శక్తిగా ఎదిగిన భారత్

-కేంద్ర పథకాలకు తమ పేర్లు పెట్టుకోవడం సిగ్గుచేటు

-కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలా

5 లో



## 'గౌరవెల్లి' ప్రాజెక్టుపై కేసీఆర్ నిర్లక్ష్యం



8 లో

పదేండ్లు గడుస్తున్నా రైతులకు చుక్క నీరివ్వలేదు

హుస్నాబాద్ చిరునామాతోనే అన్ని కార్యక్రమాలు

పర్యాటకులను ఆకర్షించేలా ఎల్లమ్మ చెరువును తీర్చిదిద్దాలి

కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్



## క్రీడల్లో రాణించాలి



చిన్నకోడూరు, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డిలు అన్నారు. పాఠశాలకు చేరుకున్న ప్రజాప్రతినిధులకు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో మండల స్థాయి క్రీడా పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని భవిష్యత్తులో అత్యుతన్నత స్థాయికి రావాలన్నారు. ఆటలతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, దేహధారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. కష్టపడి చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమేష్ చంద్ర, ఎంపిటిసి ఇట్టబోయిన శ్రీనివాస్, ఎంపిఓ సోమిరెడ్డి, ఎంఈఓ దేశిరెడ్డి, సొసైటీ చైర్మన్ కనకరాజు, పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొండం రవిందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రామేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేగం తీసిన ప్రాణం

మొదటి పేజీ తరువాయి..

ప్రయాణం అవగా అనంతసాగర్ రాజీవ్ రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీ కొట్టడంతో ముగ్గురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందగా ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రోడ్డు పక్కన నిలిపి ఉన్న లారీని వేగంగా వచ్చిన క్వాలిస్ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థులు సిద్దిపేట పట్టణానికి చెందిన కళావిపిన్ చంద్ర, నేతి నాగరాజు, మిరుదొడ్డి మండలానికి చెందిన పయ్యావుల గ్రీష్మగా గుర్తించారు. గాయపడ్డ వారిని సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు.

### సంఘటనపై మంత్రి హరీష్ దిగ్భ్రాంతి

రోడ్డు ప్రమాదంపై మంత్రి హరీష్‌రావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఉన్నత చదువుల కోసం కలలుగన్న విద్యార్థులు మృతి చెందడం బాధాకరమన్నారు. తీవ్రగా గాయాలైన నలుగురు విద్యార్థులను హైదరాబాద్‌కు తరలించాలని ఆదేశించారు. గాయాలైన మిగతా విద్యార్థులకు సిద్దిపేట ప్రభుత్వాసుపత్రిలో ఎప్పటికప్పుడు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, అధైర్య పడొద్దు అండగా ఉంటానని బాధిత విద్యార్థుల కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి మనోధైర్యాన్ని నింపారు. విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.

### క్షతగాత్రులకు మాజీ చైర్మన్ పరామర్శ
### దగ్గరుండి వైద్య సేవలపై ఆరా

సంఘటనలో తీవ్రగాయాలపాలయ్యారని తెలుసుకున్న మున్సిపల్ మాజీ చైర్మన్





రాజనర్సు, మున్సిపల్ కౌన్సిలర్లు మంత్రి సూచనలతో గాయపడిన విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించేందుకు ఆసుపత్రికి వెళ్లారు. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల కుటుంబ సభ్యులతో రాజనర్సు మాట్లాడి ధైర్యంగా ఉండండి, మేమున్నామంటూ ధైర్యం చెప్పారు. మంత్రి హరీష్‌రావు ఎప్పటికప్పుడు విషయాలు తెలుసుకుంటున్నారని, మెరుగైన వైద్యం అందించేందుకు డాక్టర్లతో సమన్వయం చేస్తున్నారన్నారు. సంఘటనకు కారణాలను అన్వేషించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించినట్లు తెలిపారు.

### అధికారుల తీరుపై ప్రజల మండిపాటు

రాజీవ్ రహదారిపై ఇష్టారీతిన లారీలను పార్క్ చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. రహదారిపై ఎన్ని ప్రమాదాలు జరిగినా పోలీస్ అధికారులకు, ఆర్ అండ్ బి అధికారులకు చీమ కుట్టినట్లయినా లేదని, ప్రమాదాల్లో ప్రాణాలు పోయే వరకు పట్టించుకోరా అంటూ విమర్శిస్తున్నారు. శనిగరం స్టేజి మొదలుకొని అనంతసాగర్ భారత్ పెట్రోల్‌పంప్ వరకు ఇష్టారీతిన రోడ్డుపైన ఇసుక లారీలను నిలిపినా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ ప్రశ్నిస్తున్నారు. సాయంత్రం అయిందంటే చాలు లారీ డ్రైవర్లు హైవే పక్కనే మద్యం సేవించి, ఆ మద్యం సీసాలను రోడ్లపై పగులగొడుతున్నారని, దారివెంట వెళ్లే మహిళల పట్ల అసభ్య ప్రవర్తనతో వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్డుపై ఇసుక లారీలు నిలపకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## రెడ్డి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి
## రూ. 50 లక్షలు మంజూరు

**మంత్రి హరీష్‌రావుకు**
**రెడ్డి సంఘం తరుపున కృతజ్ఞతలు**



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండలానికి చెందిన రెడ్డి సంఘం నాయకులు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కావాలని కోరుతూ మంత్రి హరీష్‌రావును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కోరగా మంత్రి వెంటనే స్పందించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం నాయకులు మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు , ఎంపిటిసి కొత్త కవిత శ్రీనివాస్‌రెడ్డి, మండల కర్రైతు సమన్వయ సమితి సభ్యులు మారుతి వెంకటనరసింహారెడ్డి, సూరమ్మగారి వెంకట్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యానికి భరోసా

**- ఆరోగ్య మహిళ పథకం దేశానికే ఆదర్శం**

**- పథకాల అమలులోనే దేశంలోనే తెలంగాణ నెం.1**

**- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్**

కోహెడ,సెప్టెంబర్ 12,(మనం న్యూస్)ః తెలంగాణ సర్కార్ మహిళల ఆరోగ్యానికి భరోసాను కల్పించేందుకే ఆరోగ్య మహిళా పథకాన్ని తీసుకువచ్చిందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరోగ్య మహిళా పథకాన్ని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే సతీశ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏదైనా ఆరోగ్యానికి గురైతే వైద్యుడిని సంప్రదిస్తాం. కొన్ని సంవత్సరాలు దాటిన తర్వాత మహిళల్లో సాధారణంగా కొన్ని శారీరక మార్పులు జరుగుతుంటాయి. వాటిని ముందే పసిగట్టి పరీక్ష చేసి చికిత్స తీసుకుంటే సరేసరి. లేదంటే ప్రాణాంతకంగా మారుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మహిళలు అత్యధిక శాతం అంతంత మాత్రం అక్షరాస్యతకే పరిమితమవుతారు. పొలం, ఇంటి పనుల్లో ఆరోగ్యాన్ని మరిచి రోగం ముదిరాక చివరి దశలో వైద్యులను సంప్రదించి లక్షల రూపాయలు ఖర్చు పెట్టిన ఎటువంటి ఫలితం ఉండదన్నారు. ఈ ప్రమాదం నుండి పేద మహిళలను బయటపడేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ అనే పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా పలు పథకాలను ప్రవేశపెట్టిందని, మహిళల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పథకాల అమలులో రాష్ట్రం ముందుందన్నారు. తెలంగాణ రాష్ట్రం బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయంలో మహిళా సంక్షేమంలో సరికొత్త రికార్డు సృష్టించిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మహిళలందరూ సుఖ, సంతోషాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. ఆడబిడ్డలకు కష్టం కలగనీయవద్దనే సంకల్పంతో కేసీఆర్ మిషన్ భగీరథ



పథకం తీసుకువచ్చారన్నారు. గతంలో నీళ్ల కోసం కుండలు పట్టుకుని పాదయాత్రలు చేసే మహిళలకు కానుక మిషన్ భగీరథ పథకం అన్నారు. ఆడబిడ్డల భద్రత కోసం షీ టీంలు, మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఆరోగ్య మహిళా పథకం ప్రారంభించారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొక్కుల కీర్తి–సురేశ్, జడ్పీటీసీ నాగరాజు శ్యామల, డిప్యూటీ డిఎమ్‌హెచ్‌వో సౌమ్య, ఫ్యాక్స్ చైర్మన్ దేవేందర్‌రావు, వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, వైద్యాధికారి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తైదల రవీందర్, ఎంపీటీసీలు జాగిరి కుమారస్వామి, వేముల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, నాయకులు కుమారస్వామి, పాము శ్రీకాంత్, కొక్కుల సురేశ్, పొన్నాల లక్ష్మణ్, తదితరులున్నారు.

# సమ్మెలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు

### ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

### నిత్యం మూసి ఉంటున్న మండల వనరుల కేంద్రం

మిరుదొడ్డి, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ చేస్తూ సమ్మెబాట పట్టడంతో మిరుదొడ్డి మండల వనరుల కేంద్రం మూతపడి ఉంది. ఎంఆర్‌సి మూత పడడంతో విద్యాశాఖకు సంబంధించిన పనులు స్తంభించిపోయాయి. మిరుదొడ్డి మండల కేంద్రంలో పని చేసే ఎస్ఎస్ఏ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం గత 11 రోజులుగా సమ్మె చేస్తున్నారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు






చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎంఈఓ కార్యాలయంలో ఎంఐఎస్ కో ఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, మెస్సెంజర్‌లు, పూర్తి స్థాయిలో సిఆర్‌పిల వ్యవస్థను సర్వశిక్ష అభియాన్ కింద ప్రవేశపెట్టారు. వారు సమ్మె చేపట్టడంతో ఉపాధ్యాయుల బదిలీలు, సమాచార సేకరణ వంటి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయి. సర్వశిక్ష అభియాన్ కింద సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల మందిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 12వ రోజు సమ్మె చేపట్టారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారిని రెగ్యులరైజ్ చేసి వారికి ఉద్యోగ భద్రతతోపాటు ప్రమాద బీమా, ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# గృహలక్ష్మితో ఉన్న గూడు పోతుంది జాగ్రత్త

### మూడు లక్షలతో ఇల్లు సాధ్యమవుతుందా?

### గృహలక్ష్మికి ఆరు లక్షలు కేటాయించాలి

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః గృహలక్ష్మికి దరఖాస్తు చేసుకుంటే ఉన్న గూడు కూడా పోతుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ ఎద్దేవా చేశారు. సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇమామ్ మాట్లాడుతూ ఇల్లు లేని వారికి గృహలక్ష్మి పథకం అందిస్తామని ప్రభుత్వం గొప్పలు చెప్పుంది తప్ప ఇవ్వడం లేదన్నారు. గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకుంటే మూడు లక్షలతో ఇల్లు నిర్మాణం అవుతుందా అని ప్రశ్నించారు. ఇల్లు పీకి పందిరి వేసినట్లు అన్న చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కేవలం ఎన్నికల స్టంట్ కోసమే గృహలక్ష్మి పథకానికి సీఎం కేసీఆర్ తెర లేపారన్నారు. గృహలక్ష్మికి ఇచ్చే నిధులు రూ. 3 లక్షల నుండి రూ. 6 లక్షలకు పెంచి ఇవ్వాలన్నారు. గృహలక్ష్మితోనైనా తమకు ఇల్లు వస్తుందని ఆశపడే ప్రజలకు ఇబ్బందులు పడడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే



ప్రభుత్వమే ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మాణానికి రూ. 6 లక్షలు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ఎన్నో మంచి పథకాలకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గ్యాదరి మధు, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయసొద్దీన్, ఎన్ఎస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రశాద్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు సలీం, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన



### గజ్వేల్ రూరల్ సిఐ జానకిరామ్‌రెడ్డి

ములుగు, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః మండల కేంద్రమైన ములుగు గీతాంజలి హై స్కూల్‌లో మంగళవారం షీటీమ్ ఇంచార్జ ఏఎస్ఐ శ్రీరాములు ఆధ్వర్యంలో విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గజ్వేల్ రూరల్ సిఐ జానకిరామ్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల రక్షనకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. షీటీమ్ మహిళల రక్షణ కోసం జిల్లాలో నిరంతరం కృషి చేస్తుందని, విద్యార్థులు సైబర్ నేరాలకు గురి కాకుండా తగిన అవగాహన కలిగి ఉండాలన్నారు. పోక్సో చట్టాలు, బాల్య వివాహాలు తదితర అంశాల గురించి విద్యార్థినిలకు వివరించారు. ఎవరైనా వేధించినా, అవహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా డయల్ 100కు ఫోన్ చేయాలని, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 87126 67435 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్, హెడ్‌మాస్టర్ నవనీత, మహిళా కానిస్టేబుళ్లు శ్యామల, లావణ్య, కానిస్టేబుళ్లు మహేష్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఋతుప్రేమపై అవగాహన కలిగి ఉండాలి



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః ఋతుప్రేమపై అపోహలకు తావివ్వకుండా అవగాహన కలిగి ఉండాలని డిపిఓ దేవికా దేవి, పర్యావరణవేత్త డా. శాంతి అన్నారు. ఋతుప్రేమ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి, బూర్గుపల్లి గ్రామాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు క్లాత్ ప్యాడ్‌లు వాడడం వలన కలిగే అనర్థాల గురించి, కప్స్ వాడడం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ఉండాలని ఎటువంటి అపోహలకు తావివ్వకుండా నిర్భయంగా మెన్సువల్ కప్పులు వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రావు, మందపల్లి, బూర్గుపల్లి గ్రామ సర్పంచ్‌తోపాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఐసిడిఎస్ అధికారులు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కళాశాలకు విరాళం అందించిన అధ్యాపకులు

### ఇటీవల రెగ్యులరైజ్ కావడం పట్ల పంపుసెట్ బహుకరణ



మిరుదొడ్డి, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోధిస్తున్న అధ్యాపకులు కళాశాలకు విరాళం అందజేయడం చాలా సంతోషకరమని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల క్రమబద్ధీకరించబడిన అధ్యాపకులు రామచంద్రయ్య, శన్నో దేవి, చంద్రయ్య, నరేందర్, కన్నయ్య, సంతోష్, మాధవిలు తమ సర్వీస్ క్రమబద్ధీకరించిన సందర్భంలో తమ కళాశాలకు సుమారు రూ .25 వేల విలువ గల బోరు మోటారు పంప్‌సెట్‌తోపాటు పైపును కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో బోరుమోటారు పాడైపోయి రెండు నెలలు కావడంతో కళాశాలలో విద్యార్థులు నీటి సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నారని, నీటి సమస్యను తొలగించేందుకు తాము కళాశాలకు తమవంతు విరాళంగా అందజేయడం జరిగిందన్నారు. విరాళం ఇచ్చిన అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపల్ శాలువా కప్పి సన్మానించారు.



# స్వచ్ఛబడి పనితీరు భేష్

### -వినూత్న కార్యక్రమాల పట్ల యూనిసెఫ్ బృందం కితాబు

### -రూరల్ గ్రామాల్లోని పాఠశాలల పరిశీలన





సిద్దిపేట, సెప్టెంబర్ 12, మనం న్యూస్ ప్రతినిధిః మహిళల ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుతూ క్లాత్‌ప్యాడ్‌ల వినియోగం, ప్లాస్టిక్ వాడకంతో వచ్చే ముప్పును వివరిస్తూ స్టీల్‌బ్యాంక్ ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలతో పాటు ఆరోగ్యం పట్ల, పరిసరాల పట్ల అవగాహన పెంచుతూ బడిలో నేర్పే పాఠాల లాగానే స్వచ్ఛబడిలో పాఠాలు నేర్పుతూ ప్రజలను ఆరోగ్యవంతులను చేస్తున్న స్వచ్ఛబడిని మంగళవారం ప్రపంచ



ప్రతినిధుల బృందం సందర్శించింది. స్వచ్ఛబడిని సందర్శించడానికి వచ్చిన బృందానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమా అగ్రవాల్, మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు, మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్‌లు స్వాగతం పలికారు. స్వచ్ఛబడిలోని క్లాత్ బ్యాంక్‌ను, స్టీల్ బ్యాంక్‌ను, చెత్తతో తయారు చేసే సేంద్రియ ఎరువు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బృందానికి పట్టణంలో ప్లాస్టిక్ నివారణకు చేస్తున్న కార్యక్రమాలను ప్రతి రోజు ఉదయాన్నే చెత్తబండి వాహనంతో చెత్తను సేకరించడమే కాకుండా వాహనానికి మైకులను ఏర్పాటు చేసి ఏవిధంగా అవగాహన కల్పిస్తున్నారో వారికి వివరించారు. ప్రతి ఆదివారం మటన్, చికెన్ దుకాణాలలో ప్లాస్టిక్ సంచులకు బదులుగా స్టీల్ బాక్సులను తెచ్చుకునేలా అవగాహన కల్పించి ప్రజలను ఎలా చైతన్యవంతు లను చేశారో సవివరంగా తెలిపారు. ప్రతి రోజు ఉదయాన్నే చెత్తబండి ద్వారా సేకరించిన చెత్తను మూడు రకాలుగా వేరు చేసి వాటిని ఏ విధంగా వినియోగించవచ్చో వర్మి కంపోస్ట్‌ను స్వచ్ఛ బడిలో తయారు చేసి ఏ విధంగా వినియోగిస్తున్నారో తెలిపరు. పట్టణ ఆర్పీలు ఆంబిటస్ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు తమ గృహ సముదాయాలలో వెలువడే చెత్తతో హోం కంపోస్ట్‌ను ఎలా తయారు చేసుకుంటున్నారో తెలిపారు. సిద్దిపేట జిల్లాలో ఋతుప్రేమ వంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలకు ఋతుస్రావ కప్పులు, బట్ట ప్యాడ్‌ల వినియోగానికి సంబంధించిన వీడియో సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా వారికి చూపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికి స్వచ్ఛమైన నీటిని మిషన్



భగీరథ ద్వారా ప్రజలకు అందిస్తున్న తీరును, ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణము, బస్తీ దవాఖానాలు, ప్రతి మంగళవారం మహిళల ఆరోగ్యం కోసం మహిళా దవాఖానాలు, కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా పంటలను పండిస్తున్న తీరును, నీడలేని నిరుపేదలకు ప్రభుత్వమే సొంత డబ్బులతో నిర్మించి ఇస్తున్న గృహ సముదాయాలను వంటి విషయాలను ప్రొజెక్టర్ ద్వారా చూపించారు.







సందర్శించిన 30 మంది విదేశీ ప్రతి నిధులను గొల్లబామ శాలువాతో సత్కరించారు. గొల్లబామ చీరలు, శాలువలు చేనే త కార్మికులు నేస్తారని, ఇండియాలో జరిగిన జి 20 సదస్సులో కూడా గొల్లభామ చీరల ఎగ్జిబిషన్ జరిగిందని వారికి వివరించారు.

### తెలుగులో మాట్లాడిన కెన్యా మహిళ



సందర్శనకు వచ్చిన బృందంలోని టీనా అనే కెన్యా మహిళ తెలుగులో మాట్లాడి అందరినీ మంత్రముగ్ధులను చేసింది. సందర్శించిన బృందంలో జర్మనీ, థాయ్‌లాండ్, వర్జీనియా, పర్శియా, లండన్, అర్జెంటీనా, సౌత్ ఆఫ్రికా, కెన్యా, జైన్, బ్రెజిల్, టర్కీ, స్పెయిన్, బంగ్లాదేశ్, మలేషియా, కొలం బియా, మెక్సికో, జెనీవా దేశాల నుండి ఉన్నారు.

### రూరల్ మండలంలోని గ్రామాల సందర్శన

సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాఘవాపూర్, చిన్నగుండవెల్లి గ్రామాల్లోని పాఠశాలలను యూనిసెఫ్ బృందం సందర్శించింది. గ్రామస్తులు డప్పులు, బోనాలు, ర్యాలీతో ఘనంగా స్వాగతించారు. పాఠశాలలో ఇంకుడుగుంత, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, తరగతి గదులు, అంగన్‌వాడి టీచర్లు ఏర్పాటు చేసిన పోషక ఆహార పదార్థాల స్టాల్‌ను, కంపోస్ట్ ఎరువు, స్వచ్ఛ నీటి వినియోగాన్ని సందర్శించారు. గ్రామ మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలాడుతూ ఉత్సాహంగా గడిపారు. పాఠశాల విద్యార్థులు చేసిన మల్లకంబ విన్యాసాలను తిలకించారు. పాఠశాలలోని అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామస్తుల మర్యాదలను విద్యార్థుల ప్రతిభకు వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఎం కన్సల్‌టెంట్ చెన్నారెడ్డి, డిపిఓ దేవకి దేవి, ఎంపిడిఓ , సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలి

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం

మిరుదొడ్డి, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః మిరుదొడ్డి మండల కేంద్రంలో నిర్మిస్తున్న డివైడర్ నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం డిమాండ్ చేశారు. మంగళవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఆర్ అండ్ బి నిధులతో నిర్మిస్తున్న డివైడర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివైడర్ నిర్మాణ పనుల్లో ఇసుక వాడకుండా దుమ్ముతో కూడిన మట్టిని పోస్తూ నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదన్నారు. ఇప్పటికే పలువురు కాంట్రాక్టర్ దృష్టికి తీసుకువచ్చినప్పటికి పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. అధికారులు కాంట్రాక్టర్ వద్ద మామూళ్లు తీసుకొని చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నిర్మాణ పనులు చేసే ప్రదేశంలో ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో సుమారు పది మంది ద్విచక్రవాహనాల పై నుండి పడడంతో తీవ్రగాయాల పాలయ్యారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, రోడ్డుపై ఇసుక, కంకర శుభ్రపరచాలన్నారు. ఆర్ అండ్ బి అధికారులు



దగ్గరుండి పనులు పర్యవేక్షించి నాణ్యతతో నిర్మాణ పనులు చేపట్టేలా చూడాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

# విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలి



చిన్నకోడూరు, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః రాజీవ్ రహదారి అనంతసాగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థుల కు టుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి. శ్రీకాంత్ డిమాండ్ చేశారు. విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్ర విషాదకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పరీక్ష కేంద్రాలను స్థానికం గా నిర్వహించాలని గతంలో అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసు కువెళ్లినా పట్టించుకోలేదన్నారు. పక్క జిల్లాలలో పరీక్ష సెంటర్లు వేయ డం వల్ల ఈ ఘటన జరిగిందని ఆరోపించారు. దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని, మృతి చెందిన కుటుంబాలను ఆదుకొని గాయపడిన విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని డిమాండ్ చేశారు.

## అభివృద్ధిలో దేశానికే తెలంగాణ ఆదర్శం

### పిఆర్ సబ్ డివిజన్ కార్యాలయం

### ప్రారంభించిన ఎంపి ప్రభాకర్‌రెడ్డి



తొగుట, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. తొగుట, రాయపోల్, దౌల్తాబాద్ మండలాలకు సంబంధించి తొగుట కేంద్రంగా ఏర్పాటు చేసిన పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయాన్ని ఎంపి ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం తర్వాతే తెలంగాణ అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తుందన్నారు. అధికార వికేంద్రీకరణతో అభివృద్ధి, సంక్షేమం వేగవంతమవుతుందన్నారు. నూతన జిల్లాలు, మండలాలు, గ్రామ పంచాయతీల ఏర్పాటుతో ప్రజలకు పరిపాలన వేగంగా అందుతుందని, తొగుట సబ్ డివిజన్ ఏర్పాటుతో తొగుట, దౌల్తాబాద్, రాయపోల్ మండలాల వారికి సౌకర్యవంతంగా మారుతుందన్నారు. సబ్ డివిజన్ కార్యాలయాన్ని మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ సందర్భంగా డిఈ విజయ్ ప్రకాష్, ఏఈ రామకృష్ణారెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌లను ఎంపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ నమిలె భాస్కరాచారి, దౌల్తాబాద్ జెడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్, సొసైటీ ఛైర్మన్ కె. హరికృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ దోమల కొమురయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డితోపాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పలువురి పరామర్శ



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త సాయికుమార్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ములుగు ఆత్మ కమిటీ ఛైర్మన్ గుండా రంగారెడ్డిలు వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. వారి వెంట పీర్లపల్లి సర్పంచ్ యాదవరెడ్డి, మాజీ సర్పంచ్ కొంపల్లి కర్ణాకర్, కొండపోచమ్మ డైరెక్టర్ కుమ్మరి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త పాడె మోసిన ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకుడు సాయికుమార్ (24) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎఫ్డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సాయం అందించారు. అనంతరం సాయికుమార్ అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోశారు. ఆయన వెంట జెడ్పిటిసి సుధాకర్, మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మోడీతోనే సుపరిపాలన

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః ప్రధానమంత్రి మోడీ దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తూ సుపరిపాలన అందిస్తున్నారని కేంద్ర మత్స్యశాఖ మంత్రి పురుషోత్తం రూపాలా అన్నారు. సిద్దిపేట రూరల్ మండలంలోని పుల్లూరు గ్రామంలో జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డితో కలిసి నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతీయ భావంతోనే మట్టిని సేకరిస్తున్నామని, దేశ ప్రజలు బలంగా ఉంటే దేశం కూడా బలంగా ఉంటుందనే ఆలోచనతోనే బీజేపి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో భారతదేశం బలమైన దేశంగా మారిందని ఇది దేశానికి గర్వకారణమన్నారు. ప్రపంచంలో ఎక్కడ సమస్య వచ్చినా భారతదేశం పెద్దన పాత్ర పోషించే స్థాయికి ఎదిగిందన్నారు. ప్రపంచం శాంతియుతంగా ఉండాలంటే మోదీనే ప్రధాని కావాలని ప్రజలు అంటున్నారు. కరోనా సమయం నుండి ఇప్పటి వరకు ప్రజలకు ఉచితంగా రేషన్ అందిస్తున్న ఘనత కేంద్రంలోని బీజేపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు 90 శాతం నిధులను కేంద్రమే ఇస్తుందన్నారు. కేంద్ర పథకాలకు తెలంగాణ ప్రభుత్వం తమ పేర్లు పెట్టుకొని ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదమన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, నాయకులు



మోహన్‌రెడ్డి, వంగ రాంచంద్రారెడ్డి, ఉపేందర్‌రావు, తొడుపునూరి వెంకటేశం, శ్రీనివాస్, ఉడుత శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, యోగి, భూపాల్‌రెడ్డి, కృష్ణ, అరుణ తదితరులు పాల్గొన్నారు.



## ఏడుపాయల అభివృద్ధికి వంద కోట్లు మంజూరు

### ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి

పాపన్నపేట, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః తెలంగాణలోని ప్రఖ్యాతిగాంచిన ఏడుపాయల శ్రీ వనదుర్గామాత దేవస్థానం అభివృద్ధికి సీఎం కేసీఆర్ వంద కోట్లు నిధులు విడుదల చేసినట్లు మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నిధులతో ఏడుపాయలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఆలయాలు మరింత అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కాగా ఇటీవల మెదక్ సభలోసీఎం కేసీఆర్ ఏడుపాయలకు వంద కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. నిధుల మంజూరు పట్ల ఎమ్మెల్యే సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ దళపతికి ఆర్యవైశ్యుల మద్ధతు

### ఏకగ్రీవ తీర్మాణం ఎఫ్‌డిసి ఛైర్మన్‌కు అందజేత



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ గ్రామంలోని ఆర్యవైశ్యులంతా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గజ్వేల్ ఎమ్మెల్యేగా తాము బలపరుస్తున్నామని, తమ పూర్తి మద్ధతు కేసీఆర్‌కే అని, భారీ మెజార్టీతో మరోసారి గెలిపించుకుంటామని గ్రామ ఆర్యవైశ్యులంతా ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ మేరకు మంగళవారం ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డికి తీర్మాణపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్‌కు 1 లక్ష 50 వేల పై చిలుకు మెజార్టీని అందిస్తామన్నారు. సీఎం జగదేవ్‌పూర్ గ్రమాన్ని అన్ని హంగులతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. గజ్వేల్ నియోజకవర్గం సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల కృషితో నిరంతరం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డి, ఎంపిటిసి కొత్త కవిత శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు బుద్ధ నాగరాజు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు ఇటిక్యాల గ్రామ సర్పంచ్ శేఖర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బిసి బంధుపై విమర్శలు సిగ్గుచేటు

### -ఓర్వలేకనే ఎమ్మెల్యే రఘునందన్‌రావు విమర్శలు

### -బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః కులవృత్తులకు అండగా ఉండడానికి సీఎం కేసీఆర్ రాజకీయాలకు అతీతంగా బిసి బంధు అమలు చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. తొగుటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని కులవృత్తులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి బిసిబంధు పథకం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశ జనాభాలో సగం ఉన్న బిసిల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం మరిచిందని, దీనిపై నోరు మెదపని బీజేపి నాయకులు బిసిబంధుపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. రాజకీయాలకు అతీతంగా రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అమలు చేసిన మాదిరిగానే బిసి బంధు కూఆ అందరికీ అందించడం జరుగుతుందన్నారు. బిసిల అభ్యున్నతి చూసి ఓర్వలేక ఎమ్మెల్యే రఘునందన్ రావు విమర్శలు చేసుత్న్నారన్నారు. ఏఎంసి ఛైర్మన్ దోమల కొముమరయ్య, మాజీ మండల అధ్యక్షులు కుంభాల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ జూటా మాటలతో ఎమ్మెల్యేగా ఎన్నికైన రఘునందన్‌రావు బిసిబంధు మీద విమర్శలు చేయడం



పక్కనపెట్టి కేంద్రం నుండి నిధులు తీసుకురావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ప్రభాకర్‌రెడ్డి ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ కె. హరికృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎండి. కలీమొద్దీన్, సర్పంచ్, ఎంపిటిసిలు సుతారి లలిత రమేష్, సిరినేని గోవర్ధన్‌రెడ్డి, తోయేటి ఎల్లం, గంగనిగల్ల మల్లయ్య, బొడ్డు నర్సింలు, వేల్పుల స్వామి, కొమ్ము శరత్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల తాళాలు పగలగొట్టిన వారిపై కేసులు పెట్టాలి

### -అంగన్‌వాడీలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

### -ఎమ్మెల్యే రఘునందన్‌రావు





దుబ్బాక, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః తమ న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడి టీచర్లు లేని సమయంలో అంగన్‌వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టిన అధికారులపై పోలీసులు కేసులు నమోదు చేయాలని ఎమ్మెల్యే రఘునందన్‌రావు కోరారు. మంగళవారం దుబ్బాక సిడిపిఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులకు ఎమ్మెల్యే సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న అంగన్‌వాడీలను అవమానించే తరహాలో అధికారులు కేంద్రాల తాళాలను ధ్వంసం చేయడం ఏమిటని ప్రశ్నించారు. తొమ్మిదేండ్లు గడిచినా అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేరలేదని, వారిని రెగ్యులరైజ్ చేస్తామని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని ప్రకటించి ఏండ్లు గడుస్తున్నా క్రమబద్ధీకరించడం లేదన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం అమలు చేసి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వానికి అంగన్‌వాడి, ఆశా వర్కర్లు ఎలా ఓట్లు వేసుకోవాలని, ఎన్నికల్లో ఓట్లేసే యంత్రాలుగానే వారిని ఉపయోగిస్తున్నారు తప్ప వారి సంక్షేమానికి ప్రభుత్వం ఏమాత్రం కృషి చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. అంగన్‌వాడీలకు పర్మినెంట్ భవనాలు లేక, సొంత జీతాల నుండే కిరాయి కేంద్రాల్లో ఆయలు లేకుంటే వారి ఖర్చులు కూడా వీరే భరిస్తూ వస్తున్నారన్నారు. అంగన్వాడీల పరిధిలో ఉన్న ఓటర్ల జాబితా ఇవ్వాలని, ఓటు వేయని వారిని జాబితా నుండి తొలగించాలని బిఆర్ఎస్ నాయకులు ఒత్తిడి తీసుకువచ్చినట్లు తమ దృష్టికి వచ్చిందని ఇది సరైన పద్ధతి కాదన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వం పిలిచి కనీస వేతనాలు అమలు చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయడం లేదని, సమ్మెకు వెళ్లకుండా అధికారులు అడ్డుకొని బలవంతంగా అంగన్‌వాడీలతో రిజిష్టర్‌లు రాయించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వారి హక్కు ప్రకారం వారికి రావాల్సిన కనీస వేతనాన్ని ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు శివప్రసాద్ గౌడ్, జిల్లా కార్యదర్శి కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి, బీజేపి నాయకులు మచ్చ శ్రీనివాస్, సుంకోజి ప్రవీణ్, బిక్షపతి, మల్లుగారి రమణారెడ్డి, కిష్టమ్మగారి రమణారెడ్డి, అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# సనాతనం కాదు సమానత్వం కావాలి

### డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్




దౌల్తాబాద్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః సనాతన ధర్మం ముసుగులో దేశంలో తరతరాలుగా అమలవుతున్న కుల వ్యవస్థను నిర్మూలించి డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశించిన సమానత్వాన్ని సాధించేందుకు ఉద్యమించాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ పిలుపునిచ్చారు. సామాజిక పరివర్తన పాద యాత్ర మూడవ రోజు గొడుగుపల్లి, దీపాయపల్లి, దౌల్తాబాద్, కోనాయపల్లి, గోవిందాపూర్‌ల మీదుగా చేగుంట మండలం బోనాలకు చేరుకుంది. ఈ సందర్భంగా దీపాయంపల్లి, కోనాయిపల్లి పాఠశాలలో రాజ్యాంగ పీఠికపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి మాట్లాడారు. ధర్మం ముసుగోల అంటరానితనాన్ని పాటిస్తూ తోటి మనిషిని మనిషిగా గుర్తించ నిరాకరించడమే సనాతన ధర్మమా అని ప్రశ్నించారు. మణిపూర్ గిరిజన స్త్రీలపై సామూహిక అత్యాచారాలకు పాల్పడుతూ నగ్నంగా ఊరేగించాలని ఏ ధర్మం చెప్పిందని ప్రశ్నించారు. ఈ మారణకాండను ఆపడానికి కేంద్ర బీజేపి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. అంటరానితనం నిర్మూలకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ యాత్రలో డా. కుమార్, సురేందర్‌సింగ్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, మెదక్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, బందారం స్వామి, ఎంఆర్‌పిఎస్ నాయకులు గువ్వలేగి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మల విగ్రహ ప్రతిష్ఠకు హాజరైన కాట శ్రీనివాస్ గౌడ్



జిన్నారం, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః జిన్నారం మండలం నల్తూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మతల్లి, పోచమ్మ తల్లి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో కాట శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ల దయతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, మండల ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ, ఎంపిపి రవిందర్ గౌడ్, లక్ష్మణ్, ఉప సర్పంచ్‌లు రవిందర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసమే గజ్వేల్ ప్రజల ఎదురు చూపులు

### ఈటెల రాజేందర్‌ను కలిసిన జాలిగామ ముదిరాజ్ నాయకులు



గజ్వేల్, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః గజ్వేల్‌లో జరుగుతున్న పరిణామాలు, సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా ధీటైన వ్యక్తిగా మిమ్మల్నే గజ్వేల్ ప్రజలు కోరుకుంటున్నారని, సీఎం కేసీఆర్‌కు ఎదురొడ్డి నిలిస్తే భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ముదిరాజ్ నాయకులు ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను కోరారు. మంగళవారం మండల పరిధిలోని జాలిగామ ముదిరాజ్ నాయకులు బీజేపి నాయకులు బండారు మహేష్, గజ్వేల్ మండ పార్టీ అధ్యక్షులు పంజాల అశోక గౌడ్ ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. గత రెండు మూడు రోజులుగా సీఎం కేసీఆర్‌పై ఈటెల సిద్ధమేనన్న వార్త వస్తున్న నేపథ్యంలో ఈటెల రాజేందర్ వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని, గజ్వేల్ ప్రజలంతా ఆయనకోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఈటెల గజ్వేల్‌లోని వాస్తవ పరిస్థితులు, రాజకీయ సమీకరణాల గురించి అడిగి తెలుసుకున్నారు. అతి త్వరలోనే గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటిస్తానని, పెద్ద ఎత్తున బీజేపిలో చేరికలుంటాయని ఆయన తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో జాలిగామ ముదిరాజ్ సంఘం నాయకులు స్వామి కుమార్, రామయ్య, సత్తయ్య, ఆనంద్, సుదర్శన్, యాదగిరి, ఫాల్గున తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

### -కాట శ్రీనివాస్ గౌడ్

జిన్నారం, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః జిన్నారం మండలం తహసీల్దార్ కార్యాలయం ముందు అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడి ఉద్యోగుకు కనీస వేతనం, పర్మినెంట్ చేయడం ప్రమాదబీమా కల్పించడం వంటి న్యాయపరమైన డిమాండ్‌లు ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు. లేనిపక్షంలో అంగన్‌వాడీలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, మండల ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ, ఎంపిపి రవిందర్ గౌడ్, లక్ష్మణ్, ఉప సర్పంచ్ జింకల రవిందర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రారంభించిన టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ ప్రభాకర్



సంగారెడ్డి, సెప్టెంబర్ 12, మనం న్యూస్ః కంది మండల పరిధిలో ఆరోగ్య మహిళ రెండో విడతలో భాగంగా కంది పిహెచ్‌సిలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిని పరిశీలించి ఓపి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరో విప్లవాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అన్ని వయసులతో గల మహిళలకు 8 రకాల సర్వీస్ ప్యాకేజీలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇజల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నరహరిరెడ్డి, ఎంపిపి సరళ పుల్లారెడ్డి, జెడ్పిటిసి కొండల్‌రెడ్డి, ఎంఆర్‌ఓ విజయలక్ష్మి, ఆత్మ కమిటీ ఛైర్మన్ కృష్ణారెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.



## అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు

### తప్పుడు డాక్యుమెంట్లతో సొమ్ము చేసుకుంటున్న వైనం

అమీన్‌పూర్, సెప్టెంబర్ 12, మనం న్యూస్: పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట పరిధి సర్వే నెంబర్ 164లోని అసైన్డ్ భూమిలో అనుమతులు లేకుండా నిర్మాణాలు, అమ్మకాలు సాగిస్తున్నారు. ఏడాది క్రితం కూడా ఎలాంటి నిర్మాణాలు లేని ఇళ్లకు దొంగ ఇంటి నెంబర్లు, నకిలీ డాక్యుమెంట్‌లు సృష్టించి జిఓ 58, 59 కింద దరఖాస్తులు చేస్తూ అసైన్డ్ భూములను అన్యాక్రాంతం చేస్తున్నారు. వీరిపై చర్యలు తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారులను స్థానిక గ్రామపంచాయతీ అధికారులను అలర్ట్ చేస్తు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆశా వర్కర్లకు అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ ఇవ్వడం మానుకోవాలి

### -సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వర్‌రావు



పటాన్‌చెరు, సెప్టెం బర్ 12, మనం న్యూస్: ప టాన్‌చెరు తహసీ ల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ధర్నా చేసి తహసీల్దార్‌కు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ అంగన్‌వాడి సమ్మె సెప్టెంబర్ 11న ప్రారంభమైందని, ప్రస్తుతం అంగన్‌వాడి కేంద్రాల నిర్వహణ బాధ్యత ఆశా వర్కర్లు చేయాలని పంచాయతీ అధికారులు, డిఎంహెచ్‌ఓ, మున్సిపల్ అధికారులు ఒత్తిడి చేయడం తగదన్నారు. ఆశా వర్కర్లతో వారికి పనితోపాటు అతిభారం వేస్తున్నారన్నారు. అంగన్‌వాడి కేంద్రాం నిర్వహణ బాధ్యత అప్పగించడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గీతా, హ:మావతి, మాధవి, వనజ, లక్ష్మి, సరిత, రంగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ బాల్‌నర్సయ్యకు ఎంపి పరామర్శ

తొగుట, సెప్టెంబర్ 12, మనం న్యూస్: ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ కోలుకున్న తొగుట మాజీ సర్పంచ్ మంగలపల్లి బాలనర్సయ్యను ఎంపి ప్రభాకర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల మరణించిన తొగుటకు చెందిన కొమ్మెర పద్మాకర్‌రెడ్డి కుటుంబీకులను ఎంపి పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. చందాపూర్‌కు చెందిన మాజీ ఇంచార్జ్ సర్పంచ్ జనగామ మల్లాగౌడ్ ఇటీవల మరణించగా ఆయన కుమారులు బిఆర్ఎస్ నాయకులు సుభాష్, సురేందర్, రాజా గౌడ్‌లను పరామర్శించారు. అనంతరం వెంకట్రావుపేట ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్‌కు రూ.5 లక్షలు మంజూరు కాగా మంజూరు పత్రాన్ని కుల సంఘం సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా గుడికందుల, వెంకట్రావుపేట, జప్తిలింగారెడ్డిపల్లి గ్రామాల్లో విద్యుత్ సమస్యలను నాయకులు ఎంపి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన విద్యుత్ ఎస్‌ఈకి ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను తుక్కాపూర్‌కు చెదిన నర్సయ్య, వెంకట్రావుపేటకు చెందిన ఎండి. నజీమొద్దీన్‌లకు అందించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి, వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ దోమల కొమురయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్‌రెడ్డి, చందాపూర్ సర్పంచ్ బొడ్డు నర్సింలు, వైస్ ఛైర్మన్‌లు కంది రాంరెడ్డి, యాదదిరిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



గజ్వేల్, సెప్టెంబర్ 12, మనం న్యూస్: గురుపూజోత్సవం సందర్భంగా గజ్వేల్‌లో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గజ్వేల్‌లోని ఐఓసి కార్యాలయంలో మంగళవారం గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 15 మంది ఉత్తమత ఉపాధ్యాయులను ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, గడా ముత్యంరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి, ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపిపి అమరావతి, జెడ్పీటిసి పంగ మల్లేశం, వైస్ ఛైర్మన్ జఖీయొద్దీన్, ఎంఈఓ సునీతలు ఘనంగా శాలువా, మెమెంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి ఉన్న గౌరవం ఏ వృత్తి ఉండదని, ఈ వృత్తి అత్యంత పవిత్రమైనదని, ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలుగా తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం చాలా సంతోషకరమన్నారు.

# నేడు మత్స్యకార సహకార సంఘం గుర్తింపు కార్డుల పంపిణీ

### ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్



గజ్వేల్, సెప్టెంబర్ 12, మనం న్యూస్: నేడు గజ్వేల్ నియోజక వర్గ మత్స్యకార సహకార సంఘ సభ్యుల గుర్తింపు కార్డుల పంపిణీకి రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరుకాను న్నారని, ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ అధికారుల ను ఆదేశించారు. మంగళవారం గజ్వేల్‌లో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డిలతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు నియోజకవర్గ పరిధిలోని మత్స్యకారులకు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా గుర్తింపు కార్డుల పంపిణీ ఉంటుందన్నారు. ఈ మేరకు మహతి ఆడిటోరియంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. గుర్తింపు కార్డుల జారీ విషయమై ప్రతి గ్రామంలో శిభిరాలు ఏర్పాటు చేయాలని ఏజెన్సీకి తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గ ఎంపిడిఓ, ఎంపిఓలు గ్రామాల సెక్రటరీలతో కలిసి మత్స్యకార సహకార సంఘాల సభ్యుల గుర్తింపు కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం అందరికీ భోజన వసతి కల్పించాని, సొసైటీ సభ్యులు కార్డు తీసుకొని భోజనం చేసి వెళ్లేలా చూడాలని ఏజెన్సీకి సూచించారు. ఆయన వెంట ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్, జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం, మున్సిపల్ కమీషనర్ విద్యాధర్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థులు మరణించడం బాధాకరం

### ఇందూర్ కళాశాల ప్రిన్సిపల్ డా. వి.పి. రాజు

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 12, మనం న్యూస్: విద్యార్థులు కరీంనగర్‌లో పరీక్ష రాసి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదం జరిగి ముగ్గురు విద్యార్థులు మృతి చెందడం బాధాకరమన్నారు. జేఎన్‌టియు సెల్ఫ్ సెంటర్లను ఎత్తివేసి వేరే కళాశాలలో సెంటర్లను వేయడం ద్వారా ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. గతంలో జిల్లాలోనే రెండు కళాశాలలు ఉండడం వల్ల ఎలాంటి ఇబ్బంది తలెత్తలేదని, ఇప్పుడు జిల్లా కేంద్రంలో ఒకే కళాశాల ఉండడం వల్ల అందుబాటులో ఉన్న కళాశాలలో పరీక్ష కేంద్రాలు వేయడం ద్వారా విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో చాలా ఇబ్బంది పడుతున్నారని జేఎన్‌టియుకు అనేకసార్లు విన్నవించడం జరిగిందన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలోనే పరీక్ష కేంద్రాలు ఉండడం వల్ల సిద్దిపేట చుట్టూ 40 కి.మీ.ల దూరంలోపరీక్ష కేంద్రాలు లేకపోవడం వల్ల ప్రతి సెమిస్టర్‌కు విద్యార్థులు పరీక్షలు రాయడానికి చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, జేఎన్‌టియుకు కూడా లెటర్ ద్వారా విన్నవించడం జరిగిందన్నారు. విద్యార్థులకు స్థానికంగా ఉన్న పరీక్ష కేంద్రంలోనే పరీక్ష నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జేఎన్‌టియు అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లినా కూడా అధికారులు పట్టించుకోకుండా పక్క జిల్లాల్లో పరీక్ష కేంద్రాలు వేయడం జరిగిందన్నారు. స్థానికంగా పరీక్ష కేంద్రం వేసి ఉంటే ఇంతటి ఘోర పరిస్థితి తలెత్తేది కాదని, భవిష్యత్తున్న ముగ్గురు విద్యార్థులు మరణించడం చాలా బాధను కలిగించిందన్నారు.

# శ్రావణమాసం బోనాలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు, సెప్టెంబర్ 12, మనం న్యూస్: పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామం మల్లికార్జున్ నగర్ కాలనీలో ఎన్ఎంఆర్ యువ సేన సభ్యులు ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి





కార్యక్రమానికి నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్‌కు ఘన స్వాగతం పలికారు. ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా ముందుకు కదులుతున్నానని, ప్రజలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మన్నె ప్రభు, వంశీ, అల్లూరి ప్రభు, నాయకులు సత్యనారాయణరెడ్డి, మహేష్, ప్రశాంత్, నరేష్, సతీష్, నాగరాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలి

**తెలంగాణ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ముల సంపత్ మాదిగ**




సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 12, మనం న్యూస్: కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ముల సంపత్ మాదిగ డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్. సంపత్‌కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుండి 22 వరకు జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీక రణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. బీజేపి ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలన్నారు. లేనిపక్షంలో తెలుగు రాష్ట్రాల్లో బీజేపి దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలు చేయాలని ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, కుమార్, ఎల్లవ్వ, శ్రావణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

సిద్దిపేట, సెప్టెంబర్ 12, మనం న్యూస్ ప్రతినిధి: శాంతిభద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా ప్రశాంత వాతావరణంలో అన్ని మ తాల వారు తమ పండుగలను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాం త్ జీవన్ పాటిల్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో రాబోయే రెండు నెలల్లో వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ, బతుకమ్మ, దసరా పండుగలు వస్తున్న నేపథ్యంలో పీస్ కమిటీ సమావేశాన్ని సిపి శ్వేత, కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మన దేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగిందని, ప్రతి ఒక్కరు తమ మతాల పండుగలను ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిపి శ్వేత మాట్లాడుతూ సోషల్ మీడియాలో అవాంఛనీయ సంఘటనలకు సంబంధించి ఎ లాంటి స్టేటస్‌లు, పోస్ట్‌లు పెట్టినా కఠిన చర్యలు తీసుకుంటామ న్నా రు. గణేష్ మండపాల్లో విద్యుత్ కనెక్షన్ , అన్ని సేఫ్టీ మేజర్స్ పా టిస్తూ పండుగ జరిగేలా ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. ని మజ్జనం సమయంలో అధికారులు చెప్పిన నిబంధనలు తప్పనిస రిగా పాటించాలన్నారు. మిలాద్ ఉన్ నబీ ఏర్పాట్లలో రాష్ట్ర హోం మంత్రి సమావేశంలో వెలువరించిన ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు రమేష్, బాబు, బన్సీలాల్, బిఎస్ఓ తనూజ, ఏసిపిలు రమేష్, సురేం దర్‌రెడ్డి, సతీష్, మున్సిపల్ కమీషనర్‌లు, మతపెద్దలు పాల్గొన్నారు.

## బొంతపల్లిలో మత్స్యశాఖ ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం



గుమ్మడిదల, సెప్టెంబర్ 12, మనం న్యూస్: వచ్చే ఎన్నికల్లో పటాన్‌చెరు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ నీలం మధు ముదిరాజ్‌కే కేటాయించాలని డిమాండ్ చేస్తూ బొంతపల్లి ముదిరాజ్ మత్స్యశాఖ ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీలం మధుకు ఏ పార్టీ టికెట్ కేటాయిస్తే ఆ పార్టీకి తాము మద్ధతుగా నిలబడి నీలం మధును ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు. రాష్ట్రంలో 65 లక్షల జనాభా ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గానికి కేసీఆర్ ఒక్క టికెట్ కూడా కేటాయించకుండా మొండిచేయి చూపడం సరికాదన్నారు. ఎంతో కాలంగా బిఆర్ఎస్ పార్టీలో ముందుండి పార్టీ కార్యక్రమాలు నీలం మధు ముందుకు నడిపించారన్నారు. చట్ట సభల్లో బిసిల ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ డైరెక్టర్లు వెంకటేష్, మహేష్, శ్రీనివాస్, అధ్యక్షులు సత్యనారాయణ వార్డు సభ్యులు మల్లేష్, హరికృష్ణ, శంకర్, ఎల్లేష్, శంకర్, మల్లేష్, బిక్షపతితోపాటు తదితరులు పాల్గొన్నారు.

# నేడు హుస్నాబాద్‌కు ట్రబుల్ షూటర్

### హుస్నాబాద్‌లో గులాబీ గర్జన

### గులాబీ శ్రేణులకు దిశానిర్ధేశం

### నాడు కమ్యూనిస్టుల కంచుకోట నేడు గులాబీకి కంచుకోట



హుస్నాబాద్,సెప్టెంబర్ 12,(మనం న్యూస్): గులాబీ శ్రేణులు హుస్నాబాద్ బాట పట్టారు. రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు బుధవారం హుస్నాబాద్‌లో పర్యటించను న్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గోన్న ఆనంతరం మండలంలోని శుభం గార్డెన్ వద్ద జరిగే ఎన్నికల సన్నాహక సమావేశానికి మంత్రి హరీశ్‌రావు హజరై గులాబీ శ్రేణులకు దిశా నిర్ధేశం చేయనున్నారు. ఈ సభకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ హాజరవ్వనున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గులాబీ పార్టీ సభ ఏర్పాటు చేయడం ఆసక్తిని కలిగిస్తోంది. ఎన్నికల సన్నాహక సభగా దీన్ని ఏర్పాటు చేస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలతో పాటు పట్టణం నుండి వేలాది మంది కార్యకర్తలు ఈసభకు హాజరవుతారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ గల నెలలోనే హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వొడితల సతీశ్‌కుమార్ పేరును అధికారికంగా ప్రకటించడం జరిగింది. వారం రోజుల క్రితం ఎల్కతుర్తి మండలం జగన్నాథపురం గ్రామంలో తన ఎన్నికల ప్రచారానికి కూడా శ్రీకారం చుట్టారు. నియోజకవర్గం నలుమూలల నుండి వేలాది మంది కార్యకర్తలు తరలిరాగా ఉత్సాహంగా ఆయన ఎన్నికల శంఖారావం జగన్నాథపురం నుండి పూరించారు. ఇంకా కాంగ్రెస్, బిజేపీ పార్టీల అభ్యర్థుల పేర్లు ఖరారు కాకముందే ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ ప్రచారంలో దూసుకుపోతున్నారు.

గులాబీ దండులో జోష్..........

ఒకవైపు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరోవైపు గులాబీ దండులో జోష్ కనిపిస్తుంది. హరీశ్‌రావు రాక గులాబీ సైన్యంలో మరింత ఉత్సాహన్ని కలిగిస్తోంది. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హరీశ్‌రావు సభకు తరలివెళ్లేందుకు సన్నద్ధం అవుతున్నారు. నియోజకవర్గంలో




ఏ పార్టీకి లేని విధంగా కార్యకర్తల బలం గులాబీ పార్టీకి ఉంది. గతంలో కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న హుస్నాబాద్ నేడు పూర్తిగా గులాబీ కోటలా మారిపోయింది. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఆ పార్టీ వరుసగా విజయాన్ని నమోదు చేస్తూ తన ఆధిపత్యాన్ని చెలాయిస్తూ వస్తుంది. నియోజకవర్గంలో లక్ష 50 వేల మంది వివిధ ప్రభుత్వ పథకాలకు చెందిన లబ్ధిదారులు ఉండటం గమనార్హం. మూడోసారి గెలిచి హ్యాట్రిక్ విజయం నమోదు చేసి రికార్డు సృష్టించాలని గులాబీ సైన్యం ఉవ్విల్లూరుతుంది. మూడు జిల్లాలకు విస్తరించి ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రతిపక్ష నేతలకు ఎవరికి పట్టు దొరకడం లేదు. ఎమ్మెల్యే సతీశ్ కుమార్ నాయకత్వంలో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగాయి. సతీశ్ కుమార్ ప్రతినిత్యం ప్రజల్లో అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం చొరవ తీసుకుంటున్నారనే పేరుంది. అలాగే నియోజకవర్గంలో శాంతియుత వాతావరణం ఉండేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని గడిచిన పదేళ్లలో అన్ని రంగాల్లో హుస్నాబాద్‌ను అభివృద్ధి పథంలో నిలబెట్టారని పలువురు పేర్కొంటున్నారు. కార్యకర్తల బలం ఒకవైపు, లబ్ధిదారుల సంఖ్య మరోవైపు, ఇంకోవైపు ఎమ్మెల్యే మచ్చలేని నాయకత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గెలుపుకు కృషి చేస్తాయని ఇటు పార్టీ వర్గాలు, మరో వైపు ప్రజలు విశ్వసిస్తున్నారు. ఏదీ ఏమైనా హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్నికల సన్నాహక సభ ద్వారా గులాబీలు కొత్త జోష్ నింపడంతో పాటు రాబోయే రోజుల్లో ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతంగా ముందుకు తీసుకుపోవాలని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ భావిస్తున్నారు. నియోజకవర్గానికి మంత్రి హరీశ్‌రావు రానున్న నేపథ్యంలో గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం, సంబరం నెలకొంది.

గులాబీ గర్జన సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

నేడు హుస్నాబాద్‌లో నిర్వహించనున్న గులాబీ గర్జన సభ ఏర్పాట్లను హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ పరిశీలించారు. వర్షం పడిన అంతరాయం ఏర్పడకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయనున్నారు. లైటింగ్, సౌండింగ్ ఎలాంటి ఏర్పాట్లలో కూడా లోటు ఉండద్దని ఆయన సూచించారు.





# 'గౌరవెల్లి' ప్రాజెక్టు పై కేసీఆర్ నిర్లక్ష్యం

హుస్నాబాద్,సెప్టెంబర్ 12,(మనం న్యూస్): కుర్చీ వేసుకుని కడుతా ప్రాజెక్టుల నిర్మాణంకు ఏవడు అడ్డు వస్తాడో చూస్తానన్న సీఎం కేసీఆర్ గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ విమర్శించారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని కాం గ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పొన్నం మాట్లాడుతూ గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులు ఈ ప్రాంత రైతాంగానికి గుండెకాయ అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు కావస్తున్న గౌరవెల్లి ప్రాజెక్టును మాత్రం బీఆర్ఎస్ సర్కార్ పూర్తి చేయడంలో విఫలమవుతుందన్నారు. సీమాంధ్ర ప్రభుత్వంలో గౌరవెల్లి ప్రాజెక్టు సొరంగ మార్గం, భూసేకరణ, 70 శాతం పనులను కాంగ్రెస్ పార్టీ పూర్తి చేసిందని ఆయన గుర్తు చేసారు. పదేండ్లుగా అభివద్ధి ప్రధాత అని పిలిపించుకోవడం, భజనలు బంద్ చేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని ఏమి అభివ ద్ధి చేసారో ఎమ్మెల్యే చెప్పాలన్నారు. హుస్నాబాద్‌కు నా ఓటు హక్కును మార్చుకోవడానికి దరఖాస్తు చేశానని, ఇక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకు న్నాను అన్నారు. హుస్నాబాద్ చిరునామతోనే అన్ని కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు ఆయన తెలిపారు. హుస్నాబాద్ ప్రాంతాన్ని ఏమి అభివృద్ధి చేసారో ఓట్లు వేసిన ప్రజలకు చెప్పమంటే కొందరు బీఆర్ఎస్ నాయకులు మీడియా ముఖంగా ఈ ప్రాంతంలో నన్ను తిరగనివ్వమనడం సిగ్గుచేటన్నారు. గత పది సంవత్సరాలుగా ఈ ప్రాంతాన్ని ఏమి అభివృద్ధి చేసారో మీ కార్యకర్తలకైనా చెబితే ప్రజలకు తెలుస్తుందన్నారు. 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి నేను ఎంపీగా ఏమి చేసానో ప్రజలందరికీ తెలుసు అన్నారు. సంక్షేమ కార్యక్రమాలను పంచడమే ఎమ్మెల్యే బాధ్యత కాదన్నారు. ఉత్తర తెలంగాణలో కాకతీయులు నిర్మించిన ఎల్లమ్మ చెరువు కట్ట ఎంతో అందంగా ఉందన్నారు. సిద్దిపేటలో ఉన్న చిన్న చెరువును కోమటి చెరువుగా మార్చి పర్యాటక ప్రాంతంగా మార్చితే ఎల్లమ్మ చెరువు ఎంతో పెద్దదని దీనిని ఎమ్మెల్యే ఎందుకు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధిని అద్భుతంగా చేసి వరంగల్, కరీంనగర్ , సిద్దిపేట నుండి హుస్నాబాద్ పోయి రావాలి ఎల్లమ్మ గుడి దర్శనం చేసుకోవాలి ఎల్లమ్మ చెరువు మీద మనం ఒక్కసారి విహారయాత్ర చేయాలి అనేటువంటి ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించాలని ఆయన డిమాండ్ చేసారు. తెలంగాణ ఉద్యమకారులు కేసీఆర్ సర్కార్‌లో నిర్లక్షా ్యనికి గురి అయ్యారని ఆ ప్రభుత్వంకు ఒక సారి కర్రు కాల్చి వాత పెడితే తప్ప బుద్ధి రాదన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని మార్చితేనే మనకు న్యాయం జరుగుతుంద నానరు. కాంగ్రెస్ పార్టీని గెలిపించేందకు కార్యకర్తలు కసిగా ఉన్నారని ఆయన తెలిపారు. హుస్నాబాద్ గడ్డ పై కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు.

ఈ సమావేశంలో పీసీసీ సభ్యుడు కేడం లింగమూర్తి, సింగిల్ విండో ఛైర్మన్ బొలిశెట్టి శివయ్య, కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్ నేత, ఆయా మండలాల అధ్యక్షులు బంక చందు, మంద ధర్మయ్య, జంగపల్లి ఐలయ్య, కంది తిరుపతిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ వల్లపు రాజు, భూక్య సరోజన, నాయకులు ఎం.డీ.హసన్, వెన్న రాజు, బూరుగు కిష్టస్వామి, బందెల కిషన్, వడ్డేపల్లి వెంకటరమణ, అయిత శ్రీధర్, పున్న సది, దూలం శ్రీనివాస్ గౌడ్, చింతకింది శంకర్, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.